ప్రజాశక్తి

గురువారం 19 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజేతలకు బహుమతులు అందిస్తున్న మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్

వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా

- మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్
- రాష్ట్రస్థాయి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం
- 15 కేటగిరీల పోటీల్లోని 193 మంది విజేతలకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : భారతీయుల వారసత్వ, సాంస్కృతిక సంపదైన యోగాను నేడు యావత్ ప్రపంచం అనుసరిస్తోందని, తద్వారా సమగ్రమైన, ప్రశాంతమైన, సంతప్తికరమైన జీవనశైలి వైపు పయనించే అవకాశం ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి డాన్‌బాస్కో స్కూల్‌లో ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 15 కేటగిరీల్లో 42 అంశాల్లో 526 మంది పాల్గొనగా, 193 మంది విజేతలుగా నిలిచారు. ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కారాల ఛాలెంజ్, కళాత్మక యోగా, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, యోగా క్విజ్, యోగా ఎస్సే, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ ఇలా వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం నలుమూల నుంచి పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి మంత్రులు దుర్గేష్, సత్యకుమార్... ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. పోటీలు నిర్వహించిన జిల్లా అధికార యంత్రాంగాన్ని, విజేతలను మంత్రులు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రులు దుర్గేష్, సత్యకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని సూచించారు. 974 కిలో మీటర్ల సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో యోగా, వెల్‌నెస్ సెంటర్లు వద్ధి చేయాలన్నారు. యోగాకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానముందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి నుండి రక్షణ పొందేందుకు, ఆరోగ్యమయ జీవితానికి యోగా మంచి సాధనమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025 ను రాష్ట్రప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో రెండు కోట్ల మంది రిజిస్ట్రేషన్లను లక్ష్యంగా చేసుకుంటే, ఏకంగా అది రెండు కోట్ల 30 లక్షలకు చేరిందని వివరించారు. యోగాంధ్రలో భాగంగా 103 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఆయా ప్రదేశాల ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పామన్నారు. వైద్య పర్యాటకాన్ని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నేతత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం థీమాటిక్ ఫ్లోటింగ్ యోగా ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానితో కలిసి ఆసనాలు వేసే కార్యక్రమంలో విజేతలు పాల్గొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యోగా పోటీలు నిర్వహించిన (మిగతా 2లో)

సిపిఎం పతాకావిష్కరణ, పార్టీ రాష్ట్ర విస్తృత సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం

ఎన్నికల హామీలను వేగంగా అమలు చేయాలి

సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం తీర్మానం

వార్త మెయిన్‌లో

ఇంజినీర్ల భర్తీ ఎప్పుడో ?

- విఎంసిలో తీవస్థాయిలో ఇఇ, ఎఇల కొరత
- అభివృద్ధి పనులపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలో అధికారుల కొరత వెన్నాడుతోంది. దీంతో అభివృద్ధి పనులపై తీవ్ర ప్రభావం పడుతోంది. అయితే అధికారుల భర్తీ అంశాన్ని నగరంలోని ప్రజాప్రతినిధులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదు. ఏళ్ల తరబడి ఈ సమస్య ఎదురవుతున్నా తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా మూడు సర్కిళ్ల పరిధిలో కోట్లాది రూపాయల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ముందుకు సాగడంలేదు. మరికొన్ని మందకొడిగా సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మరో శాఖకు వెళుతున్నారు. దీంతో ఇప్పటికే ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు భర్తీకాక ఇబ్బంది పడుతుంటే ఉన్న ఒక్కరు కూడా వెళ్లిపోవడంతో పనులపై ప్రభావం చూపుతోంది. అయితే బదిలీల్లో భాగంగా బందరు మున్సిపల్ కార్పొరేషన్ ఇఇ చంద్రశేఖర్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇఇ జె.శ్రీనివాస్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు వస్తున్నారు. ఇక్కడికి బదిలీపై వస్తున్న ఇద్దరు ఇఇలు గతంలో ఇక్కడ పనిచేసిన వారే. ఇఇ చంద్రశేఖర్ గత ఏడాదిలో విజయవాడ వెహికల్ డిపో, సర్కిల్-3 ఇఇగా పనిచేశారు. మరో ఇఇ

జె.శ్రీనివాస్ 2023లో పిఎ టు సి సెక్షన్లో డిఇగా పని చేశారు. మరోవైపు విఎంసి ప్రాజెక్టు డివిజన్-1 ఇఇ వెంకటేశ్వరరెడ్డి ప్రజారోగ్య శాఖకు బదిలీ అయ్యారు. ఆయన ప్రస్తుతం ఆమెరికాలో ఉన్నారు. ఈనెల 28,29 తేదీల్లో విజయవాడకు వచ్చిన తర్వాత ప్రజారోగ్య శాఖలో బాధ్యతలు స్వీకరిస్తారని విఎంసి చీఫ్ ఇంజినీర్ (సిఇ) శ్రీనాథ్‌రెడ్డి వివరించారు. అలాగే చంద్రశేఖర్ కూడా అమెరికాలోనే ఉన్నారు. ఆయన కూడా అక్కడి నుండి వచ్చిన తర్వాత బాధ్యతలు తీసుకుంటారని చెబుతున్నారు. మరో ఇఇ జె.శ్రీనివాస్ జాయినింగ్ రిపోర్టు అందించినా నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విశాఖపట్నంలో ఉన్నందున ఇంకా బాధ్యతలు తీసుకోలేదు. ఈనెల 21వ తేదీ అనంతరం విఎంసి కమిషనర్ వచ్చిన తర్వాతే శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగిస్తామని సిఇ తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో ఏడుగురు ఇఇలకు గాను ప్రస్తుతం కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. సర్కిల్-1, పార్క్సు సెక్షన్, వెహికల్ డిపో, ప్రాజెక్టు డివిజన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఇద్దరు ఇఇలు ఇక్కడికి వస్తున్నా, ఇక్కడ నుంచి ఒక ఇఇ బదిలీ అవడంతో మరో ఇద్దరు అవసరమవుతారు. ఇఇల కొరత కారణంగా పార్కు సెక్షన్, వెహికల్ డిపో తదితర సెక్షన్లలో డిఇ స్థాయి అధికారికే (మిగతా 2లో)

గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి ఆయా పాఠశాలల్లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులకు ఈనెల 25వ తేదీన పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వివరాలను తర్వాత తెలియజేస్తామని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దుర్గగుడి ఇఒ నాయక్‌కు ప్రమోషన్

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడ కనక దుర్గమ్మ ఆలయ ఇఒ శీనా నాయక్‌కు బుధవారం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఆయన సాయంత్రం దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు.

ఇఒ నాయక్

ఏపీలో కొత్త రేషన్ కార్డులపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే

ప్రజాశక్తి - అమరావతి

ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో కొత్త రేషన్ కార్డుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. ఈ-కేవైసీ నమోదుతో కొత్త రేషన్ కార్డులను ఇవ్వనుంది.ఈ సర్వే ఆధారంగా బోగస్ రేషన్ కార్డులను ఏరివేసే పనిలో ప్రభుత్వం ఉంది. అర్హులైన వారికే కొత్త రేషన్ కార్డులు జారీ చేయనుంది. రేషన్ కార్డులు ఉన్న వారికి బియ్యం, చక్కెర, కందిపప్పు వంటివి అందిస్తోంది. కాగా, గత నెల నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తోంది.

50 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ

6వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 50 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులను బుధవారం ఏడో అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ (రైల్వే కోర్టు) కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ మొత్తం 50 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.5 లక్షల జరిమానా విధించారు.

ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలి

మంత్రి నిమ్మలకు నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని, బుడమేరు వరద నివారణ చర్యలు సత్వరమే చేపట్టాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వివిధ పార్టీల నేతలు విజ్ఞప్తి చేశారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయా పార్టీల నేతలు కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పి.ప్రసాద్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నేతలు మాట్లాడుతూ తక్షణమే బుడమేరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టకపోతే మరోసారి విపత్తు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ అండర్ టర్నెల్‌ను ఆధునీకరించాలని, దాని నీటిపారుదల సామర్థ్యం పెంచాలని కోరారు. కొండపల్లి శాంతినగర్ వద్ద నిర్మించే గైడ్‌వాల్‌తో పెద్దగా ఉపయోగంలేదన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ పనులు కూడా మందకొడిగా సాగుతున్నాయని పేర్కొన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి విజయవాడ వరకు పలుచోట్ల బుడమేరు ఆక్రమణలకు గురైందని, 3051 ఆక్రమణలు జరిగినట్లు సర్వే నెంబర్లతో సహా ప్రభుత్వానికి రిపోర్ట్ అందిందని, ఆ ప్రకారం ఆక్రమణలను తొలగించేందుకు ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని కోరారు. పేదలు ఉంటే ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామం వద్ద పడిన గండ్లను, మంతెన నుండి కేసరపల్లి వెళ్లే మార్గంలో కూలిపోయిన చప్టాను, ఉప్పులూరు వద్ద శిథిలమైన వంతెనలను పునరుద్ధరించాలని, గుర్రపుడెక్క, తూడుకాడ తొలగించి పూడికలు తీయించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే బుడమేరు ఆధునీకరణ పనులకు రూ.1500 కోట్లు కేటాయించాలని కోరారు. ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు, కొల్లేరు నుంచి సముద్రంలో కలిసే వరకు ఉన్న ఆక్రమణలు తొలగించాలన్నారు. బుడమేరుతోపాటు కొల్లేరును కూడా ప్రక్షాళన చేయాలన్నారు. బుడమేరు ప్రారంభం నుండి సముద్రంలో కలిసే వరకు ఉన్న ఒంపులు, వంకలు సరిచేయాలని, వంతెనలు ఎత్తులు పెంచాలని, మరిన్ని కానాలు ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి నిమ్మల స్పందిస్తూ దశలవారీగా బుడమేరు ముంపు నివారణ చేబడతామని హామీనిచ్చారు.

మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం అందిస్తున్న వివిధ పార్టీల నేతలు కె.రామకృష్ణ, దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు, నరహరిశెట్టి నరసింహారావు, పి.ప్రసాద్ తదితరులు

యోగాపై విస్తృత ప్రచారం

బ్యాంకర్లకు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ సూచన

ప్రజాశక్తి - విజయవాడ

యోగాసనాల సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం బాగుంటే అది ఆర్థిక పురోగతికీ విలువైన మార్గమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, వాసవి ఇంటర్నేషనల్ క్లబ్స్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుంటే వైద్య ఖర్చుల రూపంలో చేసే వ్యయం తగ్గటం వల్ల వారిలో డబ్బులు పొదుపు చేసే సంస్కృతి పెరుగుతుందని.. అది వ్యక్తి శ్రేయస్సుకు, ఆర్థికాభివద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇదే వేదికపై కొన్ని రోజుల కిందట వైద్యులు కూడా యోగా సాధన చేశారని.. వారి ప్రసంగాల్లో సైతం యోగాసనాలు ఆచరించడం ద్వారా అద్భుతమైన ఆరోగ్యం ప్రజలకు లభిస్తుందని తెలిపారన్నారు. యోగ సాధన విశిష్టతపై బ్యాంకర్లు తమ ఖాతాదారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. జీవితంలో ఏం సాధించాలన్నా ఆరోగ్యంగా ఉండటం ముఖ్యమని.. ప్రతిఒక్కరూ తమ రోజువారి జీవితంలో యోగ సాధనకు కొంత సమయం కేటాయించాలన్నారు. యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగసమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్ సూచన మేరకు బ్యాంకు శాఖలను సందర్శించే ప్రతి ఖాతాదారునికి యోగాసనాల విశిష్టతను తెలియజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంగా జీవించడం కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకున్న రోజున యోగా సాధన ప్రతిఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతుందన్నారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ జీవన విధానంలో ఒకనాడు యోగాసనాలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉండేవన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎల్‌బీసీ సీఎం గౌతమ్ లక్ష్మీనారాయణ, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఎస్‌బీఐ ఆర్ఎం శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్, ఏపీజీబీ ఆర్ఎం ప్రసాద్, కేడీసీసీ జీఎం రంగబాబు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

మహారాజశ్రీ కృష్ణాజిల్లా అవనిగడ్డ 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో

MVOP No. 91/2024

బిట్వీన్ :

కందుల నాగలక్ష్మి వగైరా .... పిటీషనర్స్

మరియు

కొలుసు గోపిరాజు వగైరా .... రెస్పాండెంట్స్

టు,

2వ రెస్పాండెంట్ :

శ్రీమతి నెలవల విజయ్‌శ్రీ భర్త : ఎన్.రవిచంద్ర, బస్ ఓనర్, బస్ నెం. AP16 TS 8856 ప్లాట్ నెం.404, సాయిప్రదాత రెసిడెన్సీ, వినాయక గుడివీధి, ఆయుష్ హాస్పిటల్ ప్రక్కన, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎ.పి. 520007.

పై నెంబరు ఓ.పి.లో 2వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 27-6-2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 27-6-2025

అవనిగడ్డ

ది.16-6-2025

పల్లపోతు అంకరాజు
పిటీషనరు తరపు న్యాయవాది
మచిలీపట్నం. సెల్ : 9441518947

మొదటిపేజీ తరువాయి

వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా

విధానాన్ని సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి వివరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర అనేది ఒక ఈవెంట్ కాదని.. ఓ గొప్ప ఉద్యమం అని అన్నారు. ముందుగా ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణత్యాగం చేసిన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమంలో రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంతో సాగిన కళాత్మక ప్రదర్శన ప్రేక్షకుల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపింది. మన వీర సైనికుల పోరాట పటిమ, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ సాగిన ప్రదర్శన ప్రతిఒక్కరి మనసులను కదిలించింది. కార్యక్రమంలో భాగంగా ప్రజ్ఞా యోగా - ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రదర్శనతో పాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డాక్టర్ వి.రాణి, డాక్టర్ రామత్లేహి మేరుగు, డాక్టర్ రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్న మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్

ఇంజినీర్ల భర్తీ ఎప్పుడో ?

ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి పనులు సాగిస్తున్నారు. దీంతో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ, అజమాయిషీ కొరవడుతోంది. పనుల్లో నాణ్యత లోపిస్తోంది. త్వరగా పూర్తి చేయాల్సిన కొన్ని ప్రాజెక్టులు దీర్ఘకాలంగా సాగించాల్సి వస్తోంది. ప్రస్తుతం పార్కుల సెక్షన్‌ను పర్యవేక్షిస్తున్న డిఇ స్థాయి అధికారి చంద్రశేఖర్... ఉద్యానవన విభాగం (ఎడిహెచ్) బాధ్యతలు కూడా చూడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అర్హత లేకపోవడం, అదనపు బాధ్యతలు పర్యవేక్షించాల్సి రావడంతో పనుల్లో కూడా నాణ్యత లోపిస్తోందనే విమర్శలు వస్తున్నాయి.

క్షేత్రస్థాయి పర్యవేక్షకుల భర్తీ ఎప్పుడో ?

క్షేత్ర స్థాయిలో వివిధ రకాల పనులను పర్యవేక్షించాల్సిన ఎఇల కొరత కూడా దీర్ఘకాలంగా నెలకొని ఉంది. ఈ పోస్టులను భర్తీ వెంటాడుతూనే ఉంది. ఈ పోస్టులను భర్తీ చేసి ఇంజినీరింగ్ విభాగాన్ని గాడిలో పెట్టాలనే ఆలోచన ఉన్నత స్థాయి అధికారులకు లేకుండా పోయింది. 46 మంది ఎఇలకు గాను 16 మంది మాత్రమే ఉన్నారు. ఈ పరిస్థితి ఏళ్ల తరబడి ఉన్నా భర్తీ మాత్రం జరగడం లేదు. ఫలితంగా పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లేకపోవడం, నిధులు దుర్వినియోగం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు మారుతున్నా విఎంసి ఇంజినీరింగ్ విభాగంలో అధికారుల భర్తీ పూర్తిస్థాయిలో జరగడంలేదు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంలో ఏ చిన్న పని ప్రారంభించాలన్నా దాని అంచనాల దగ్గర నుండి ఆ పని పూర్తయ్యే వరకు, ఆ తర్వాత కూడా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎఇ స్థాయి అధికారులపైనే ఉంటుంది. పూర్తి స్థాయిలో ఎఇలను భర్తీ చేయకుండానే సచివాలయాల్లోని 25 వార్డు ఎమినిటీస్ (సౌకర్యాల కల్పన) సెక్రటరీలను ఉపయోగించుకుని వివిధ రకాల పనులు చేయిస్తున్నారు. వాస్తవంగా వీరు సివిల్ ఇంజినీరింగ్ విద్యనభ్యశించిన వారు కాదు. కేవలం వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థాయి మాత్రమే వీరిది. ఈ నేపథ్యంలో ఎంతో కీలక విభాగమైన ఇంజినీరింగ్‌లో పోస్టులను భర్తీ చేసి నగరాభివృద్ధి గాడిలో పడేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA

O.P. No. 42/2025

Between :

The Mithra Mutually Aided Co-Operative Thrift and Credit Society Limited, Regd No. AMC/KNA/DCO/2019/124, Rep. by its Chief Executive Officer, Gannavaram, Krishna District. ..... Petitioner

AND

R3 : Vutla Gopi Chand, S/o Nageswara Rao, D.No.1-1, Makkapeta Road, Penu ganchiprolu, Penuganchiprolu Mandal, NTR District - 521190 ...Respondent

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 17-7-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 17-7-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం : డిఇఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు

విద్యార్థులకు పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యాన్ని ఉపయోగించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీకే రామారావు తెలిపారు. బుధవారం ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల స్థాయి విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు ఘనంగా పెరిగాయని, ఆరవ తరగతి చేరే విద్యార్థులకు బ్రిడ్జి కోర్స్ ద్వారా 40 రోజులు పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. విద్యార్థులు ఇష్టపూర్వకంగా మధ్యాహ్నం భోజనం ఆరగించేందుకు సన్న బియ్యం ప్రవేశపెట్టామని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఉప విద్యాశాఖ అధికారి ఐ. పద్మారాణి మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇప్పటినుంచి ప్రణాళిక బద్ధ బోధన జరగాలని సూచించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల పై సమస్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం. శ్రీనివాస్ పలు ప్రధానోపాధ్యాయులు పాతూరి రవితేజ, ఎ. శ్రీహరి కుమార్ ఎన్. నవీన్, కె.రాకేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ రామారావు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ: తారకరామ వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బచ్చు రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్యకు అభినందన

ప్రజాశక్తి-ఉయ్యూరు: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ సాధించిన కడవకొల్లుకు చెందిన కట్టా అలేఖ్యను ఉయ్యూరు డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి జి. పద్మారాణి అభినందించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న అలేఖ్య ఇటీవల నిర్విహించిన ఎన్ఎంఎం ఎస్ పరీక్షలో ప్రతిభ కనపరచి స్కాలర్షిప్ పొందేదుకు ఎంపికైంది. ఈసందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అలేఖ్యను ఘనంగా సత్కరించారు. స్కూల్ హెచ్ఎం పూర బెనర్జీ, ఎం.శ్రీధర్, ఉపాధ్యాయులు, బాబూజీ పాల్గొని అలేఖ్యను అభినందించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం నాగలక్ష్మి నోట్ బుక్స్ అందజేసారు.

రాష్ట్రంలో విధ్వంసకర పాలన : సుంకర

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు పేరుతో పాలకులు విధ్వంసకర పాలన సాగిస్తున్నారని ఏఐసీసీ మెంబర్ సుంకర పద్మశ్రీ భక్త విమర్శించారు. గన్నవరంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ఆమె ఆగ్రహించారు. మూడు బొమ్మల సెంటర్లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని అభివృద్ధి పేరుతో ధ్వంసం చేసి పంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్ల పక్కన చెత్తకుప్పల్లో పారవేసిన అధికారుల తీరుపై మండిపడ్డారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభివద్ధి పేరుతో షాపులను పగలకొట్టించడంతో పాటు రోడ్డుపై వ్యాపారాలు చేసుకునే వారికి ఆసరా లేకుండా చేశారని విమర్శించారు. ఎక్కడైనా విగ్రహాలు తొలగించాలంటే ముందుగా సంబంధిత పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వడంతో పాటు పంచాయితీలో తీర్మానం చేయాలన్నారు. గన్నవరంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, అధికారులు మాత్రం ఆ నిబంధన పాటించకుండా ఏకపక్షంగా రోడ్డు పక్కనే 15 ఏళ్లుగా ఉన్న విగ్రహాలను తొలగించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. విగ్రహాలను తొలగించడమేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు.

కార్మికుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడివాడ : ఇటీవల గాయాల పాలైన కార్మికుడికి ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అర్థిక సహాయం అందజేశారు. బుధవారం స్థానిక కటారి రంగనాయకమ్మ వీధిలో నివాసం ఉంటున్న సామంతుల శ్యామ్ లక్ష్మణరావు ఇటివల స్థానిక ఆటోనగర్లో షెడ్లో వెల్డర్గా పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో తన ఎడమ చేయి గూడు క్రాక్ అవ్వడం జరిగింది. ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రమాదానికి గురైన కార్మికుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.లక్ష్మణరావు, అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు ఎస్.ఎం మొహద్దిన్ భాషా, రెడ్డి నాగరాజు, కల్వకుంట నాగరాజు, మాదిరి శ్యామ్కుమార్, అన్నమనేడి వెంకటరమణ పాల్గొన్నారు.

అంకినీడుప్రసాద్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ ఇటీవల మరణించారు. స్థానిక శివగంగ సమీపంలోని గెస్ట్హౌస్లో నివాసముంటున్న యార్లగడ్డ అంకినీడుప్రసాద్ కుమారుడు యార్లగడ్డ రామేశ్వర ప్రసాద్ సోదరులను బుధవారం అవనిగడ్డ మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్బాబు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు వైసిపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చింతలపూడి లక్ష్మీనారాయణ, నాయకులు కొల్లాల మధు, వెన్నా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో డ్రోన్ల వినియోగంతో ఖర్చు ఆదా : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఒక వరం లాంటిదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మోపిదేవి మండలానికి చెందిన ఇరువురు రైతులకు దాదాపు పది లక్షల రూపాయల విలువచేసే డ్రోన్లను 80 శాతం రాయితీతో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు 80 శాతం రాయితీతో డ్రోన్లను సరఫరా చేస్తుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. డ్రోన్ల ద్వారా వ్యవసాయం చేయడం చాలా అనుకూలమైందన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు ద్రవరూపంలో డ్రోన్ల ద్వారా చాలా తొందరగా తక్కువ సమయంలో పొలంలో పంటకు వెదజల్ల వచ్చన్నారు. గతంలో రసాయనాలు వెదజల్లాలంటే ఎకరాకు వెయ్యి రూపాయలు ఖర్చవుతుండేదని, నేడు డ్రోన్ల ద్వారా కేవలం 200 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందన్నారు. ఆ ప్రకారం 80 శాతం ఖర్చు ఆదా అవుతుందన్నారు.జిల్లాలో 32 మంది రైతు సంఘాలకు డ్రోన్లు మంజూరు చేశామని అందులో 15 సంఘాలు ముందుకు వచ్చి పైకం చెల్లించాయని, అందులో రెండు సంఘాలకు నేడు డ్రోన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. డ్రోన్ల విలువ 9.80 లక్షలు రూపాయలు అవుతుందని అందులో 80 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. రైతులు తమ పొలంలో డ్రోన్ వినియోగించుకున్నాక ఇతర గ్రామాల్లో అవసరాలకు అద్దెకు ఇచ్చుకోవచ్చన్నారు. ఆ ప్రకారం వారికి అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు.కూలీలు దొరకడం కష్టమవుతున్న ఇటువంటి సమయంలో ముఖ్యంగా వరి పండించే రైతులకు డ్రోన్లు గొప్ప వరమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డ్రోన్ గాలిలోకి ఎగిరి ఎలా పని చేస్తాయో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, వ్యవసాయ అధికారి రామ్ కుమార్, హారిక, శ్రీ విఘ్నేశ్వర రైతు సంఘం మెరకనపల్లి రైతు ప్రదీప్, శ్రీ ఆంజనేయ రైతు సంఘం కోసూరు వారి పాలెం రైతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మంగినపూడి బీచ్లో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్లో స్నానం చేస్తూ గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. తాలూకా పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం గుడ్లవల్లేరు మండలం పెంజెంద్ర గ్రామానికి కి చెందిన షేక్ జిలానీ(30) మంగళవారం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి వచ్చి సముద్రంలో స్నానం చేస్తూ అలల ఉధతికి గల్లంతయ్యాడు. జిలానీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం ఉదయం అతని మతదేహం లభ్యమైంది. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వ జన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జిలానీకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెదపట్నం సముద్రపు ఒడ్డున మృతదేహం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలంలోని పెదపట్నం పంచాయతీ శివారు గొల్లగూడెం సముద్రపు ఒడ్డున బుధవారం వ్యక్తి మృతదేహం లభ్యమయింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం ముదినేపల్లికి చెందిన గణేష్ (34) సముద్ర తీరంలో బైక్ రైడింగ్ చేస్తున్న సమయంలో ఒడ్డున ఉన్న పైప్లైన్కు బైక్ ఢీకొట్టడంతో ప్రమాద సంభవించిందని గ్రామస్తులు అంటునానరు. హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న తాలూకా పోలీసులు మతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వ జన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-మోపిదేవి: చల్లపల్లి వైపు నుంచి పులిగడ్డ వెళ్తున్న చిలపర్తి దినేష్ (24) బుధవారం మధ్యాహ్నం 216 జాతీయ రహదారిపై కప్తాను పాలెం పాల కేంద్రం వద్ద ఎదురుగా వచ్చే లారీ కింద పడి చనిపోయాడు. పల్సర్ బైక్ పై వెళ్తున్న దినేష్ ఎదురుగా వచ్చే లారీని గుద్ది అక్కడికక్కడే చనిపోయినట్లు మోపిదేవి పోలీస్స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ తెలియజేశారు. తన ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెప్తున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన దినేష్ పులిగడ్డ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొడాలి నాని అరెస్టు అవాస్తవం : ఎస్పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మాజీ మంత్రి కొడాలి నానిపై ఉన్న కేసుల నేపథ్యంలో కలకత్తా ఎయిర్పోర్ట్లో అరెస్టు చేశారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వస్తున్న వార్తలు అవాస్తవం అని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు స్పష్టం చేశారు. ఒకవేళ ఆయనను అరెస్టు చేస్తే ఆ సమాచారాన్ని అధికారికంగా తెలియజేస్తామని, అంతేకానీ ఇలాంటి నిరాధారమైన వార్తలను సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినా, పోస్ట్ చేసినా అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారు ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

చెరువు అభివృద్ధికి నిధులు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బేతవోలులోని చెరువు అభివద్ధికి అమత్ పథకం కింద రూ.2.5 కోట్ల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలోని టిడిపి కార్యాలయంలో బేతవోలు వార్డు పెద్దలు, జనసేన నాయకులు ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలసి ప్రతేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సందు పవన్, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న సత్యబాబు

మంచినీటి పైపులైన్ల లీకేజీని అరికట్టాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 44వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్ నాలుగు స్తంభాలు కొండ ప్రాంతంలో నెలకొన్న ప్రజాసమస్యలపై సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. డివిజన్లో మంచినీరు పైపులు లీకేజీ కారణంగా మంచినీరు వృథాగా పోతుందని స్థానికులు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నెల రోజులుగా లీకేజీ కారణంగా ప్రజలు, రహదారులు బురదమయమై వాహనదారులు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి గ్రంథాలయం సెస్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ వాటి నిర్వహణపై కూడా చూపించాలన్నారు. ఇక డివిజన్‌లోని మూసివేసిన గ్రంథాలయం తెరిపించాలని మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. డివిజన్ పర్యటన్లో 44వ డివిజన్ సిపిఎం కార్యదర్శి ఆర్.మోహన్, పార్టీ నేతలు పుల్లారావు బి.సుదర్శన్, వెంకటేశ్వరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల రోడ్డు అభివృద్ధి కోరుతూ నిరసన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లలో ఎన్టీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డును సీసీ రోడ్డు వేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కంచికచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారి ఏ చిన్నపాటి వర్షం వచ్చినా బురద చేరి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలేజీ రోడ్డును సీసీ రోడ్డు వేయాలని కంచికచర్ల మండలంలో పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయాలని, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని మెస్ పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు షేక్, ఖజా, ప్రేమ్ కుమార్, సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి కూరగాయలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో యాత్రికులను కూడా భాగస్వామ్యం చేయటం ఒక అద్భుతమైన ఆలోచన అని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సుంకర అక్కయ్య నాయుడు అన్నారు. పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో తనతో పాటు విద్యనభ్యసించిన మిత్రుల సహకారంతో అశోక్‌నగర్‌లోని వెల్లంకి రామ మోహనరావు వీధి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి బయలుదేరిన పది టన్నుల కూరగాయల వాహనాన్ని బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల స్థాయి నుంచి తమ మిత్రబృందం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారమన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మరడ నాగేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మండవ కుటుంబరావు 2006లో ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంతో పాటు విదేశాలలో యాత్రికులు 18 సంవత్సరాలుగా టిటిడికి కూరగాయలను వితరణగా అందిస్తున్నారన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు 'తల్లికి వందనం' వర్తింపజేయాలి

ధర్నాలో యూనియన్ నేతల డిమాండ్

చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాశీనాథ్, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : పారిశుద్ధ్య కార్మికులకు కూడా తల్లికి వందనం పథకంతో సహ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేయాలని కోరుతూ మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం సెంటర్‌లో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్‌కు కార్మికులతో కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ మునిసిపల్ ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, ఎన్ఎంఆర్ కార్మికులకు షరతులు లేకుండా తల్లికి వందనం పథకంతో సహ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొత్తం వర్తింప చేస్తూ , ఉత్తర్వులు జారీ చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకాన్ని కార్మికులకు వర్తించకపోతే వారిని కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విజయవాడ నగరపాలక సంస్థలోని 64 డివిజన్ల పరిధిలో 4,774 మంది కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. కార్మికులందరికీ జీఓ నెంబర్ 36 ప్రకారం రూ.21 వేలు, రూ.24 వేలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెల 25 తరువాత కార్మికులు సమ్మెకు వెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, కోశాధికారి డి.స్టీఫెన్‌బాబు, నాయకులు టి.తిరుపతమ్మ, బి.బ్రహ్మయ్య, వి.శ్రీనివాసరావు, ఎం.దుర్గారావు, ఎన్.నరేంద్ర, కె.జయరావు, శీలం దాసు, సైదులు, టి.చిన్న, వెంకట్రావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న స్థానికులు

విజయవాడ : పసుపు తోటలో స్మార్ట్ మీటర్లపై నిరసన కార్యక్రమం జరిగింది. బుధవారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ మనకు తెలియకుండానే ప్రైవేటు ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించి వెళ్లిపోతున్నారన్నారు. జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి లోపం లేకపోయినా మీటర్ బిగించి డబ్బులు కూడా వసూలు చేస్తున్నారు. మీటర్లు పెట్టొద్దని పెట్టిన మీటర్లు తీసేయాలని మీటర్ల పెట్టకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని 2002లో చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు ఒప్పందం మేరకు కరెంట్ చార్జీలు పెంచితే హైదరాబాదు బషీర్ బాగ్‌లో పోలీసులు కాల్పుల్లో ముగ్గురు నాయకులు చనిపోయారని అనేకమంది ఆసుపత్రి పాలయ్యారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కరెంటు ఛార్జీలు పెంచడానికి సాహసం చేయలేదన్నారు. దాదాపు 16 సంవత్సరాలు పాటు కరెంటు ఛార్జీలు పెంచలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కె.మురళి, ఎం.సత్యవతి, వి.కనకదుర్గ, ఎం.మణి, టి.తిరుపతయ్య, ఎం.స్వరూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

కార్మికుల సమస్యలపై సమ్మెకు మద్దతివ్వాలి

ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలపై పోరాడేందుకు ఈనెల 20 తర్వాత చేయనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పట్టణ ప్రముఖులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు మద్దతిచ్చి జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మహేష్ కోరారు. కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. పట్టణాలలో మంచినీటి సరఫరా, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్, ఫిట్టర్, డ్రైవర్, మెకానిక్ ఫంక్షనింగ్, పెయింటింగ్, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్కులు, లీక్ వర్కర్లు, మేస్త్రిలు, వెటర్నరీ తదితర విభాగాలలో ప్రజలకు సేవలందిస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు తమ కుటుంబాలను పస్తుల నుండి కాపాడుకోవడానికి ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. పలు డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహిస్తూ కార్మికులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రమాదభరితమైన విధులు నిర్వహిస్తున్న వారికి భద్రతా సౌకర్యాలు లేవు. రిస్క్ అలవెన్స్ ఇవ్వడం లేదని అన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న కొండపల్లి ఇంజనీరింగ్ వర్కర్స్ మేస్త్రి ఎం.వాసు వాటర్ లైన్ వెల్డర్ దుమ్మిక్ రాజ్, అప్పలరాజు, పిట్టర్ రెంటపల్లి శ్రీను, వేముల శ్రీను (పిట్టర్), ఎలక్ట్రీషన్ శ్రీను, నోజు కుమార్, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

నిబద్ధతతోనే మంచి పేరు : ఎంఇఒ

ఏసుమణిని సన్మానిస్తున్న ఎంఇఒ, తదితర ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-గంపలగూడెం: నిబద్ధత తోనే మంచి పేరు వస్తుందని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ బీసీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి బదిలీపై మేడూరు పాఠశాలకు వెళ్లిన కొంగల ఏసు మణికి వీడ్కోలు పలికారు. నూతన హెచ్ఎం కరిచేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ పాల్గొని ఏసు మణిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ పాఠశాలలో చేసిన సేవలను మేడూరులోనూ కొనసాగించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. విద్యార్థుల పట్ల మెలగిన తీరును వివరించారు. ఈ సందర్భంగా, ఏసు మణి మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా ఈ పాఠశాలలో పనిచేసిన కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బొల్లెపోగు పల్లవి, సిబ్బంది, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై కత్తితో దాడి

ప్రజాశక్తి -విజయవాడ : ఆర్టీసీ డ్రైవర్‌పై ప్రయాణికుడు కత్తితో దాడి చేసిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణాలోని పరకాల డిపోకు చెందిన టిజి 0320036 నెంబర్ గల సర్వీసు విజయవాడ మీదుగా గుంటూరు వెళ్తుంది. ఈ సర్వీసుకు సూర శ్రీనివాస్, ప్రకాష్ ఇద్దరు డ్రైవర్లు. విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ నుంచి గుంటూరుకు బయలు దేరిన సర్వీసులోకి స్టేషన్ ఔట్ గేట్ వద్ద బాషా అనే ప్యాసింజర్ ఎక్కాడు. ఈ క్రమంలో బస్సు వారధి ఫ్లైఓవర్ వద్దకు చేరుకున్న సమయంలో బాషాకు, డ్రైవర్ సూర శ్రీనివాస్ మధ్య వివాదం చోటు చేసుకుంది. వెంటనే ప్రయాణికుడు బాషా కత్తి తీసుకొని డ్రైవర్ శ్రీనివాస్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో శ్రీనివాస్ చేతికి గాయమైంది. ఎస్ఐ మణి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యోగా సాధనలో కొండపల్లి మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి డాన్ బాస్కో పాఠశాలలో గత మూడు రోజులుగా యోగ సాధన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మేము సైతం ఆరోగ్య పరిరక్షణకు ముందు ఉంటామంటూ కొండపల్లి మున్సిపల్ కార్మికులు పాల్గొంటున్నారు. వివిధ ఆసనాలను సాధన చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. యోగ సాధనంతో మానసిక శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.

పంచాయతీ కార్మికుల ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : తల్లికి వందన అమలుచేసి సంక్షేమ పథకాల అమలుచేయాలని డిమాండ్ చేస్తూ నగర పం చాయతీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వ హించి బోస్ సెంటర్ లో ధర్నా చేశారు. ర్యాలీకి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంఘీభావం తెలిపి పారిశుద్ధ్య న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని సిఎంకు, మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటే శ్వరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగరాజు, సురేష్, రమణ, సామ్రాజ్యం, కృష్ణవేణి, వెంకటేశ్వరావు కార్మికులు పాల్గొన్నారు.

హైస్కూల్ అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె.బాబా సాహెబ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గానుగపాడు వచ్చిన జవహర్‌ను మర్యాదపూర్వకంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి శాలువా కప్పి సత్కరించారు. మీ సొంత ఊరైన అయినా గానుగపాడులోని ఉన్నత పాఠ శాలకు ప్రభుత్వం నుండి విధులు మంజూరు చేయించి అభివృద్ధికి బాటలు వేయించాలని ఉపాధ్యాయులు జవహర్ ను కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వి.సాయిరాం, ఎస్.వి.బి.రాజేంద్ర ప్రసాద్, వి.భూపతిరావు, బి.రాము, పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు 50 శాతం రాయితీపై అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 1,021 మంది రైతులకు 4.10 కోట్ల రూపాయల విలువచేసే యంత్ర పరికరాలకు సంబంధించి 1.90 కోట్ల రూపాయల రాయితీ జంబో చెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు పొలం పనులకు రావడం చాలా కష్టంగా ఉన్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం వలన రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు.ఈ పథకం కింద ట్రాక్టర్ తో నడిచే



చెక్కును పంపిణీ చేస్తున్న కలెక్టర్ బాలాజీ

యంత్ర పరికరాలు, రోటవేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ భూమ్ స్ప్రేయర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను 50 శాతం రాయితీ తో అందజేస్తుందన్నారు.రైతులకు సాగు చేయడానికి అయ్యే పెట్టుబడిలో అధిక భాగం కూలీలకే ఖర్చు అవుతుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వారికి ఖర్చు తగ్గుతుందన్నారు.ముందస్తు రాయితీపై పనిముట్లను ఆగ్రోస్ సంస్థ ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. నిబంధనల మేరకు నమోదు చేయబడ్డ యంత్రాలను సరఫరా చేస్తున్నామన్నారు. కర్షక్ పోర్టల్ ద్వారా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ డేటా లను వినియోగించి పారదర్శకంగా గుర్తించి అమలు చేస్తున్నామన్నారు.గత ఐదు సంవత్సరాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు మాత్రమే అర్హత ఉందన్నారు. వ్యవసాయ పరికరాలను ఎప్పుడూ లేనంతగా రైతులకు రైతు సేవ కేంద్రాల దగ్గరే అందించడం జరుగుతుందన్నారు .గ్రామమంతా ఒక యంత్ర పరికరం కాకుండా ఒక్క కుటుంబానికి ఒక యంత్రం పరికరం తీసుకుంటే వ్యవసాయం సులభతరం అవుతుందన్నారు. తమ పొలంలో పని పూర్తయ్యాక ఇతర రైతులకు కూడా అద్దెకు ఇచ్చుకోవచ్చన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ దిశగా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, ఏవోలు రామకుమార్ , హారిక పలువురు రైతులు పాల్గొన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఈనెల 21న జరగనున్న యోగాంధ్రను జయప్రదం చేయాలని ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వి ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని ఉషా రామ విద్యార్థులు కళాశాల నుండి పొట్టిపాడు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని, యోగా వల్ల వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత ప్రతికటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకష్ణ, డాక్టర్ శ్రీహరి బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, పిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు

ప్రజాశక్తి-పామర్రు

ఉద్యోగ విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పామర్రు మండల సచివాలయ ఉద్యోగులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డే సందర్భంగా నిర్దేశించిన ప్రతి కేంద్రంలోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిర్వహించాల్సిన విధుల పట్ల నిర్లక్ష్యం తగదని సాకులు చెప్పరాదని అలా చేసిన వారిపై వేటు తప్పదని ఆయన సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పామర్రు మండల ప్రత్యేక అధికారి ఫణి, ఎంపీడీవో కే జ్యోతి పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-పామర్రు: స్థానిక ఆరేపల్లి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగమేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ లిమిటెడ్, బజాజ్ ఫిన్సర్వ్ లిమిటెడ్, టాటా క్యాపిటల్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, శ్రీ సాయి గణేష్ మెడికల్స్, పేటిఎమ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 275 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 128 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 39 మంది పై స్థాయి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి

నరేష్, మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, బందరు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్, నీటి సంఘం చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్, జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ తుర్లపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని సమగ్ర శిక్ష నందు అవుట్ సోర్సింగ్ ద్వారా పనిచేయుచున్న ఎం ఆర్ సి లలో మరియు పాఠశాలలో పనిచేయుచున్న వివిధ విభాగముల వారు రిక్వెస్ట్ మరియు మ్యూచివల్స్ బదిలీలకు దరఖాస్తు లు చేసుకోవాలని సమగ్ర శిక్ష ఎపిసి, కుముదిని సింగ్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సమగ్ర శిక్ష లో వివిధ విభాగాలలో అనగా ఎక్స్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ క్లస్టర్ రిజర్వు మొబైల్ టీచర్స్, మండల లెవెల్ అకౌంటెంట్స్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సైట్ ఇంజినీర్స్, మెసెంజర్స్,ఆఫీస్ సబార్డినేట్స్ బదిలీలకు ఈ నెల 19 నుండి 21వ తేదీ వరకు జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయము, మచిలీపట్నం వారికి స్వయంగా దరఖాస్తులు అందజేయలన్నారు. కావున పైన తెలిపిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వారి రిక్వెస్ట్ మరియు మ్యూచివల్స్ ట్రాన్స్ఫర్ల కొరకు దరఖాస్తు చేసిన వారు వారి సీనియారిటీ లిస్టులు తయారు చేసి ఈ నెల 24న జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సీనియారిటీ లిస్టులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27వ తేదీలోపు తెలియజేయాలన్నారు. 28న ఫైనల్ సీనియారిటీ జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, 30 తేదీన కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌గా శివరాంప్రసాద్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌గా టి.శివరాం ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మను కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. శివరాం ప్రసాద్ పశ్చిమగోదావరి పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌గా పనిచేస్తూ ఇటీవల బదిలీపై కృష్ణాజిల్లాకు వచ్చారు.

అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ లోని అంగన్వాడీ కేంద్రాలను బుధవారం సిడిపిఓ.ఎస్.ప్రసన్నవిశ్వనాథ్ నాలుగో నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లల గ్రోత్, ఎత్తు, బరువులను పరిశీలించారు. పిల్లల స్కూల్ వర్క్ పుస్తకాలను పరిశీలించారు. అలాగే ఆహార నాణ్యతను, రోజువారీ మెనూ సైతం పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం కార్యకర్త ఎన్ గోపి తో మాట్లాడుతూ స్కూలు విద్యార్థుల హాజరు పెంచాలని ఆదేశించారు. అలాగే అంతకుముందు మూడో నెంబర్ కేంద్రాన్ని సైతం పరిశీలించారు.

టెన్త్ విద్యార్థులకు ఉచిత శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: పదో తరగతి ఫెయిలైన విద్యార్థులకు బుధవారం నుంచి తమ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులను ఏర్పాటు చేశామని వన్‌టౌన్ కొత్తపేటలోని ఎస్ఆర్ఎస్వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎస్ఆర్ఎస్వి బిఇడి కళాశాల) సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజేటి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్కె దుర్గా తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామని వివరించారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శిక్షణా తరగతులు కొనసాగుతాయని తెలిపారు. ఇతర వివరాల కోసం 7995593859 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

చీడపీడలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని శేరికల్వపూడి గ్రామంలో బుధవారం రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ వారు కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వారు మరియు పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ బి.నవీన్ మాట్లాడుతూ మండల రైతులకు సార్వ సాగుగాను వరి అనుకూల రకాలను సూచించారు. అంతేకాకుండా వరి నారుమడి యాజమాన్యంపై కూడా రైతులకు కలుపు మరియు చీడపీడల గురించి అవగాహన కలిగించారు. వరి నారుమడిలో అవసరమేరకు ఒక కేజీ పొటాష్ ఎరువులు, జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, అంతేకాకుండా నారుమడిలో ఐదు సెంట్లు నారు మడికు కర్బో ప్యూరాన్ గుళికలు 120 గ్రాములు ఇసుకలో కలిపి నీళ్ల తీసి చల్లవలసిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో లోయ సునీల్ రైతులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: రైతులు వ్యవసాయంలో పంట మార్పిడి చేసుకోవాలని, ఉద్యాన పంటలు పండించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జి రమేష్ సూచించారు. బుదవారం మండలంలోని ఆత్కూరు, పొట్టిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా భూములను సందర్శించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ పామాయిల్ పంట దిగుబడులు లాభాలు బాగున్నాయని, అటువంటి ఉద్యాన పంటలను సాగు చేసుకోవడం ద్వారా లాభం చేకూరుతుందని అన్నారు. జీలుగా, జనుము, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్లను వేసుకోవాలని అన్నారు. వీటిని 30 నుండి 45 రోజుల వరకు పూత దశ వచ్చేవరకు పెరగనిచ్చి ఆ తర్వాత భూమిలో కలియదున్నితే మంచి ఎరువుగా భూమికి అందుతుందని దీనివల్ల భూమికి అదనపు పోషకాలు లభించి భూమి సారవంతంగా తయారవుతుందని వివరించారు. తద్వారా రైతులు వరి పంటకు రసాయన ఎరువులను తగ్గించి వేసుకోవచ్చని, దీనివల్ల అధిక దిగుబడులు వచ్చి రైతులకు లాభం చేకూరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి చందు, వ్యవసాయ శాఖ సిబ్బంది నాగేశ్వరావు, రమాదేవి, రాణి, రైతులు పాల్గొన్నారు.

మొవ్వ: వరి నారుమడులలో యాజమాన్య పద్ధతిని అవలంభించడంతో పాటు నారుమడులు పోసుకునే ముందు విత్తన శుద్ధి చేసుకుంటే అధిక దిగుబడులు లభిస్తాయని మొవ్వ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు సూరపనేని శ్యామల పేర్కొన్నారు. కూచిపూడి గ్రామపంచాయతీ

కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి సురేష్‌బాబునాయక్ మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ జొన్నలగడ్డ కుమార సోమేశ్వర్, సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పమిడిముక్కల: మంటాడ, కపిలేశ్వరపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ గణేష్‌రెడ్డి నారుమడిలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తాడంకి గ్రామ పశు వైద్య సహాయకులు షకావత్ అలీ, గ్రామ వ్యవసాయ సహాయకులు బి శ్రీలత, జి.సురేష్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

2 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల కేంద్రం రెడ్డిగూడెం రోడ్డులో బుధవారం సుమారు రెండు కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.రామకృష్ణ మాట్లాడుతూ తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ఉన్న దేశి రెడ్డి భువనేశ్వరి రెడ్డి పచ్చిగోళ్ళ నాని పోలుబోయిన రాకేష్ గంద్రపు సతీష్ నలుగురిని అదుపులో తీసుకున్నారు. కేసు దరాఓ్యప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో తహాశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి ఆర్ఐబి సుజాత పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధార్థ హైస్కూల్లో యోగా శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో సిద్ధార్థ హైస్కూల్ పాఠశాలలో 'యోగాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగా శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా జూన్ 21 అందరూ యోగా చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.విజయలక్ష్మి, యోగా గురువు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాడీ చెకప్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో పెద్ద రామాలయంలో మాజీ కృష్ణా జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, దేవస్థాన నిర్వాహకులు తుమ్మేపల్లి నరేంద్రరావు, మాజీ పెద్ద రామాలయం దేవాలయం అధ్యక్షులు తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు సౌజన్యంతో హ్యూమన్ కేర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంస్థ కొత్తా జ్యోతి ఆర్గనైజేషన్‌లో ఆయుర్వేదిక్ నాడీ తరంగణీ యంత్రం ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించారు. రెండో రోజు కార్యక్రమాన్ని జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సాంప్రదాయ ఆయుర్వేద పద్ధతులను ప్రజలు పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొత్తా పురుషోత్తం, బండారు రవికుమార్, కాకరపర్తి సోమేశ్వరరావు, చౌడవరపు సుదీర్, వైయస్ చిన్నారావు, యు.గంగరాజు, విజయ్ కుమార్, సామినేని రాము, కె.కొటీశ్వరావు, కోమవరపు భాను తదితరులు పాల్గొన్నారు.

వేదాద్రి ఆలయంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన మండలంలోని వేదాద్రి, బండిపాలెం గ్రామంలోని కౌలు భూములు '9' బిట్లుకు గానూ మొత్తం య.46.89 సెంట్లుకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఉదయం గం.10.00 ల నుండి శ్రీ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో జగ్గయ్యపేట రంగనాయక స్వామి కార్యనిర్వాహణాధకారి సిహెచ్.జయప్రకాష్ బాబు పర్యవేక్షణలో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. '9' బిట్లుకు మొత్తం రు. 2,51,000/- లు ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. దేవస్థానంలో తలనీలాలు పోగుచేసుకొను లైసెన్సు 2025 జూన్ 7 నుంచి 2026 జూన్ 7 వరకు కాలపరిమితికి సీల్డు టెండరు-కం-బహిరంగ వేలంపాట, ఇ-టెండరు నిర్వహించారు. బహిరంగ వేలంపాటలో బాపట్ల జిల్లా చీమకుర్తి గ్రామం కత్తుల యాదగిరి రూ.15,06,000లకు హెచ్చుపాట పాడారు. సదరు లైసెన్సుకు గత సంవత్సరం కన్నా హెచ్చు పాడారు. 3,36,000లు పెరిగింది. సీల్డు టెండరు, ఇ-టెండరులో ఎవరు పాల్గొనలేదని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

వీధి బాలలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వీధి బాలలు... చదువుకి దూరమైన పిల్లలు బడిబాట పట్టేలా అవగాహన కల్పించేందుకు కొత్తపేటలోనే ఎస్ కె పీ వీ వీ హిందూ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అవగాహన కార్యక్రమాలను " రండి మా స్కూల్లో చేరండి" అనే పేరుతో బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు తొలుత పాఠశాలలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బ్రాహ్మణ వీధి, చిట్టినగర్ అడ్డరోడ్డు ప్రాంతాలలో ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టి చదువుకుంటే వచ్చే ఫలితాల గురించి వివరించారు. పాఠశాలలో విద్యార్థులు సాధిస్తున్న అత్యుత్తమ ఫలితాలు, క్రీడలు, ఎన్సిసి, పనితీరును, ప్రభుత్వం, పాలకవర్గం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అమలయ్యే పథకాలు, సౌకర్యాలను వివరించారు. బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించాలని కోరారు. ఈ

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యు. వెంకటేశ్వరరావు, జె. ఆనంద కుమార్, కే. శ్రీనివాస్, డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్. శ్రీనివాసరావు, ఐ. శశికళ, కె. కృష్ణ, ఉపాధ్యాయుల ప్రతినిధి బి. బ్రహ్మేశ్వర రావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట :

విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామం పేరాబత్తుల దళితవాడలో ఇటీవల జరిగిన కరెంటు ప్రమాదంలో విసంపల్లి మరియదాసు ఇల్లు దగ్ధమైంది. టిడిపి గ్రామ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి యువ నాయకులు ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. తాతకుంట్లలో కరెంటు పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్న కోలేటి రాజుకు, మిట్టగూడేనికి

బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

చెందిన సాలి నాగేశ్వరరావు మనవరాలు చదువు నిమిత్తం కూడా ఎన్ఆర్ఐ గిరిబాబు ఆర్థిక సాయం అందజేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ సచివాలయాల సెక్రటరీలకు సూచించారు. 53వ డివిజన్ పరిధిలోని సచివాలయాల సెక్రటేరిలతో స్థానిక కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ బుధవారం సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనంతో పాటు అర్హులైన వారికీ రేషన్ కార్డ్సు మంజూరు తదితర అంశాలపై చర్చించిన్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యంతరాలు, అర్జీలు స్వీకరించి అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ

సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ అప్పాజీ

సమావేశంలో డివిజన్లోని సచివాలయాల సెక్రటేరిలు వెంకటలక్ష్మి, రబ్బని, అలేక్యా, నయీమా, భాను, శ్రీకాంత్, సృజన పాల్గొన్నారు.

రేషన్ డీలర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - విస్సన్నపేట :

విసన్నపేట మండలం కొండపర్వ గ్రామం రేషన్ డీలర్ దోసపాటి వెంకట రామారావు బుధ వారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న విస్సన్నపేట మండల డీలర్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దుర్గమ్మను దర్శించుకున్న రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనక దుర్గమ్మను ఎపి శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు దర్శించుకున్నారు. బుధవారం కొల్లేరు సమస్యపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్రసాధికార కమిటీ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రికి వచ్చిన వారిని కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మ దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం, దుర్గమ్మ చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కేంద్రసాధికార కమిటీ సభ్యులు చంద్ర శేఖర్ గోయల్, జె.ఆర్.భట్, సునీల్ లిమాయే, కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్, అటవీ, పర్యావరణ శాఖ అధికారులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న బోనాల జాతర కమిటీ సభ్యులు

హైదరాబాద్ శ్రీ భాగ్యనగర్ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ సభ్యులు కనక దుర్గమ్మను బుధవారం దర్శించుకున్నారు. ఆషాడ మాసం సందర్భంగా ఈ 29న ఆనవాయితీ ప్రకారం కనకదుర్గమ్మకు బంగారు బోనం సమర్పించడానికి కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ కు వినతి పత్రం అందజేశారు. 500 మందితో హైదరాబాద్ నుండి సప్త మాతృకలకు సప్త బంగారు బోనం సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. జూలై 18న హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల అమ్మవార్ల తరుపున విజయవాడ అమ్మవారి ఆలయానికి సారె సమర్పణకు రావాలని ఆహ్వానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి.రాఘవేందర్, ఎం.పి.గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీరు మీరుపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నీరు మీరు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో తాగునీటిని జాగ్రత్తగా వాడుకోవాలని నీటిని వృథా చేయకూడదన్నారు. ప్రపంచంలో మానవాళి మనుగడ సాగిస్తుందంటే దానికి కారణం నీరు అని భూమి మీద ఉన్న నీటి వసతులను జాగ్రత్తగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్తులో జీవజాతి మనుగడ కష్టమవుతుందన్నారు. ఇంకుడు గుంటలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాముడు, మేజర్ మన్నె స్వామి, డాక్టర్ దేవానంద్, సుభాషిని, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

50 మందికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ :

విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 50 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను ఏడో ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (రైల్వేకోర్టు) కోర్ట్‌లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ మొత్తం 50 మందిలో ముగ్గురికి ఒకొక్కరికి ఏడు రోజుల చొప్పున జైలు శిక్ష మిగిలిన 47 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.4.70.000 జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సిపి సూచించారు.

వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కృష్ణా వికాస్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ ఎ హిమబిందు హాజరై వృద్ధుల చట్టాలు, వృద్ధులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, జెనరల్ సెక్రటరీ మెట్టెల ఆంజనేయులు, న్యాయవాదులు దాసరి నాగేశ్వరావు, గాంధీ, రాజశేఖర్, నరేష్, పారాలీగల్ వాలంటీర్స్, ఆశ్రీమ నిర్వాహకులు కోట సమాధానం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హిమబిందు

డ్వాక్రా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : మండలి

ప్రజాశక్తి-ఘంటసాల: డ్వాక్రా మహిళలు మత్స్య పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఘంటసాల మండలం చిట్టూర్పు శివారు చాట్రగడ్డ వాని ఎస్సీ కాలనీలో డ్వాక్రా మహిళ కొడాలి వెంకటలక్ష్మి నూతనంగా ఏర్పాటు చేసిన కొరమేను చేపల ఉత్పత్తి ప్లాంటును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. రాంకి ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి తమ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.4,41,000లతో ఉదయ్ ఆక్వా కనెక్ట్ సంస్థ సాంకేతిక సహకారంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నిరుపేద ఎస్సీ డ్వాక్రా మహిళలను మత్స్య పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన

కొరమేను చేపల సాగును ప్రారంభిస్తున్న మండలి

మాట్లాడుతూ మత్స్య రంగంతోనే రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు, డ్వాక్రా మహిళలు కేవలం పది - పదిహేను సెంట్లలో ఏర్పాటు చేసుకునేందుకు అనువుగా ఉన్న ఈ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా కొరమేను చేప సాగు ద్వారా ఆర్థిక పురోభివద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. కొరమేను చేపలు ఏడాది పొడవునా మార్కెట్లో అందుబాటులో ఉండేలా ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో నూతన విధానాలతో ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ముందుగా చిట్టూర్పులో పట్టాభి మెమోరియల్ సహకారంతో పుట్ట గొడుగుల ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవీ రామిరెడ్డి, పట్టాభి మెమోరియల్ ప్రతినిధి డాక్టర్ స్వర్ణశ్రీ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు దాసరి సతీష్ బాబు, డీ.ఆర్.డీ.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరహరనాథ్, ఘంటసాల మండల జనసేన నాయకులు సుగ్గన పవన్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు పాల్గొన్నారు.

20న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో క్లీన్ కారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గుడివాడ లక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ధ్యేయంతో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలో మేనేజర్ రిటైల్ సేల్స్ ఆఫీసర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ టెక్నీషియన్ కెమిస్ట్ తదితర ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ సి ఇంటర్ ఐటిఐ డిప్లమో డిగ్రీ బీటెక్ లో ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఉదయం పది గంటలకు ప్రారంభిస్తారని 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటర్వ్యూలు కొనసాగుతాయని లక్ష్మీ తెలిపారు ఆసక్తిగల అభ్యర్థులు 9014333335 నెంబర్ ని సంప్రదించాలని కోరారు.

విద్యుత్ స్తంభాలతో పశువుల షెడ్డు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఓ వ్యక్తి విద్యుత్ స్తంభాలతో పశువుల షెడ్డు నిర్మించాడని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వనరులను ప్రైవేటు వ్యక్తులు వ్యక్తిగతంగా ఉపయోగించుకోవడంపై ఆయన ఫిర్యాదు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ఆ శాఖకు సంబంధించిన వనరులను జాగ్రత్తగా కాపాడాల్సి ఉందని, విద్యుత్ స్తంభాలను ప్రైవేటు వ్యక్తులు వినియోగించుకున్నప్పటికీ చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై స్పందించి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పేద విద్యార్థి చదువుకు చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రతిభగల విద్యార్థి చదువు ముందుకు సాగడానికి పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఆ విద్యార్థి కుటుంబానికి చేయూతనిచ్చే కార్యక్రమం బుధవారం ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో జరిగింది. ఇంటర్ విద్యార్థినిని ప్రోత్సహిస్తూ లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా రూ.1.58 లక్షల నగదు అందజేశారు. మచిలీపట్నంలోని భాష్యం హైస్కూల్లో

చదివిన చినముత్తేవి శ్రీలక్ష్మి నాగ మదుల పదవ తరగతిలో 591 మార్కులు సాధించింది. ప్రస్తుతం మదుల విజయవాడ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ బైపిసి చదువుతుంది . ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు 430 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి వచ్చిన ఆమెకు లంకి శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ద్వారా లక్షా 58 వేల రూపాయల నగదును బుధవారం సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాయన సుశీలరావు, ఎస్‌బిఐ రిటైర్డ్ ఏ.జీ. హనుమంతరావు, ఎల్.సాయిబాబు, సిహెచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కన్నా సోదరులకు విక్కుర్తి పరామర్శ

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండల పరిధిలోని ఎదురు మొండి గ్రామానికి చెందిన కన్నా ముత్యాలమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కు ర్తి శ్రీనివాస్ బుధవారం ఆ గ్రామం వెళ్లి ముత్యాలమ్మ కుమారులు. మాజీ జడ్పిటిసి కన్నా నాగరాజు, కన్నా రామ్మోహన్రావు, కన్నా వెంకటేశ్వరరావు, సర్పంచి సుధా కీర్తనలను పరామర్శించి ముత్యాలమ్మకు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, రేపల్లె ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: వర్షాలు మొదలై వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ 216 జాతీయరహదారి వెంబడి ప్రయాణిస్తూ మచిలీపట్నంలోని సత్య కన్వెన్షన్ వద్ద శివగంగ, ఘంటసాల మండలంలోని ఐనంపూడి ప్రధాన డ్రెయిన్, అదేవిధంగా చల్లపల్లి మండలంలోని గుండేరు ప్రధాన డ్రైనేజీలను పరిశీలించారు. అధిక వర్షాలు కురిసినపుడు ముంపుతో రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందుగానే మురుగు కాలువల్లోని గుర్రపుడెక్క, తూడు, కిక్కిస వంటి కలుపును తక్షణం తొలగించాలని అధికారులకు సూచించారు. ముందుగా ప్రాధాన్యత కలిగిన సాగునీటి మురుగు కాలువలకు పనులను పూర్తి చేయాలని, తర్వాత మిగిలిన డ్రెయిన్ల పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పులిగడ్డ అక్విడెక్ట్ వద్దకు చేరుకుని అక్కడ

జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. అక్విడెక్ట్‌కు రెయిలింగ్, ఫ్లోరింగ్ తదితర పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ఎస్ఈ మోహన్ రావు, కేసి డివిజన్ ఈఈ రవి కిరణ్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పాటదారులకు షాపులు ఎప్పుడు అప్పగిస్తారు?

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రధాన రహదారి వైపు నందు గల ఆరు షాపులకు బహిరంగ వేలం నిర్వహించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పాటదారులకు షాపులు అప్పగించకపోవడం పట్ల లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాటదారులైన తుంగల రామాంజనేయులు, కంభంపాటి యుగంధర్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది 31 నాటికి పంచాయతీ ప్రధాన రహదారి వైపు ఉన్న 1 నుండి 6 నెంబర్ వరకు షాపులకు లీజు గడువు మార్చి 31 నాటికి ముగియడంతో అవనిగడ్డ గ్రామపంచాయతీ వారు ఏప్రిల్ 15న ఈ ఆరు షాపులకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంపాటలో తమతో పాటు మరో నలుగురు ఆ పాట షాపులకు సంబంధించి రూ 30 వేల చొప్పున డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలంలో షాపులు దక్కించుకోవడం జరిగిందన్నారు. వేలంపాట నిర్వహించి రెండు నెలలు గడిచినప్పటికీ నిబంధనల ప్రకారం పాత్రధారులైన తమకు ఆ షాపులు అప్పగించవలసి ఉందని ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్ డిపిఒ డిఎల్పిఒలకు అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. అయినప్పటికీ పాతవారు ఇంకా ఆ షాపుల్లో కొనసాగడంతో పాటు వారిని పంచాయతీ వారు ఖాళీ

చేయించకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. అందువల్ల గతంలో ఉన్న వారిని ఖాళీ చేయించి తక్షణమే తమకు అప్పగించవలసిందిగా కోరారు లేనియెడల తాము చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు రామాంజనేయులు యుగంధర్లు అధికారులకు తెలిపారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు: పేదరికం మంచి విద్యార్థులకు ఆటంకం కారాదని స్థానిక ఏజీ అండ్ ఎస్ జి కళాశాల డైరెక్టర్ జిజెపి వినయ్‌కుమార్ అన్నారు స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి నర్రా సుధారాణి అన్నే రాణి కళాశాలలో ఇద్దరు పేద విద్యార్థులకు బుధవారం ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున

స్కాలర్షిప్లు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల అందించే సంక్షేమ కార్యక్రమాలతో దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలం పెంచడం వల్ల వారిలో దిగునీకతమైన మేధాశక్తిని వెలికి తీయవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆశా పోస్టుల భర్తీకి చర్యలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట ప్రకటనలో తెలిపారు. మొత్తం 26 ఆశా కార్యకర్త ఖాళీలను భర్తీ చేయుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోస్టుల భర్తీకి 25 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఈ నెల 23 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాల కోసం https://krishna.ap.gov.in సందర్శించాలన్నారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల పట్ల కష్ణా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.శర్మిష్ట సంతప్తిని వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపి ఎక్కువగానే ఉందని, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు (ఈ హెచ్ ఆర్) ఆన్లైన్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా ఘంటసాల గ్రామ శివారులోని పెద్దగూడెంలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఫౌండేషన్ వరకు నిర్మాణం జరిగిందని, కొంత స్థల సమస్య ఉన్నట్లు వివరించారు. బడ్జెట్ రిలీజ్ అయిన తర్వాత పనులను పూర్తి చేస్తామని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్, వైద్య సిబ్బంది ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభాకర్ వర్ధంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: సర్వోదయ నాయకుడు మహాత్మా గాంధీ అనుచరుడు ప్రభాకర్‌జీ వర్ధంతి కార్యక్రమం అవనిగడ్డ గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ప్రభాకర్ జి విగ్రహానికి ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు రెండు నిమిషాలు మౌనం పాటించి

శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ 1977 దివిసీమ ఒప్పెన విషాద ఘటన సంభవించిన సమయంలో ప్రభాకర్‌జి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తయి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కోనపరెడ్డి చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

బోడె ప్రసాద్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కంకిపాడు: పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా కంకిపాడు మార్కెట్ యార్డులో కేక్ కట్ చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహించారు. కంకిపాడు పాత టీడీపీ ఆఫీసులో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పులి కామేశ్వరావు, టీడీపీ

సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, రోహిణి కుమారి, గుడివాడ సామ్రాజ్యం, అడపా నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డిపాజిటర్ ఎడ్యుకేషన్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - మైలవరం : ఆర్‌బిఐ సహకారంతో ఆర్ట్స్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మహిళా సాధికార కార్యాలయంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు. సమీకృత గ్రామీణ గిరిజన అభివృద్ధి సేవా సంస్థ, కట్టేవరం, తెనాలి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన డాక్టర్ కలహస్తి (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం) ఆర్బిఐ నియమాలు, ప్రభుత్వ పథకాలు, లోన్లు, సబ్సిడీ లోన్లు, బ్యాంకు ఖాతాల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. డిపాజిటర్లకు వారి హక్కులు, రక్షణ చర్యలు గురించి గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఆర్ఎస్ శంకర్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ మోసాలు, డిజిటల్ దుర్వినియోగాలు, కేవైసీ మాడ్యూల్, పొదుపు ప్రాముఖ్యత, గార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, మహిళల స్వయం సహాయక సంఘాలు, మైక్రో ఫైనాన్స్, బీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, క్రెడిట్ స్కోర్, రైతులకు పంట రుణాలు, పిఎం కిసాన్, పంటల బీమా వంటి అంశాలను వివరించారు. మహిళలు బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని డిజిటల్ మోసాల నుండి రక్షించుకోవడానికి అప్రమత్తత అవసరమని, ఖాతాల నిర్వహణ, అలవాట్లు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఆర్డిఎస్ రాష్ట్ర సమన్వయకర్త షేక్ హుస్సేన్, ఏటీఎం శామ్యూల్, ఆర్కిడ్స్ కార్యదర్శి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ విజేతకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఓపెన్ కేటగిరి 63 కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించిన తిరుపతమ్మను ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బుధవారం అభినందించారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 15, 16వ తేదీల్లో జరిగిన పోటీల్లో జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారు బంగారుపేటకు చెందిన ముద్ద కొండమ్మ, శ్రీనివాసరావు దంపతులు వారి కుమార్తె తిరుపతమ్మతో ఎంఎల్‌ఎను మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రాజగోపాల్ ఆమెకు మెడల్ వేసి, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, మల్లెల కొండయ్య, దేవరశెట్టి నాగరాజు, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎకూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసిపి ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం 40, 41, 42, 43, 45 డివిజన్ ల క్లస్టర్ అధ్యక్షుడు కేసరి కృష్ణారెడ్డి ఊర్మిళ నగర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆయా డివిజన్ల కార్పొరేటర్ లు, నాయకులతో కలిసి వైసిపి మీడియా సెల్ రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - కంచికచర్ల : వ్యవసాయంలో యంత్రీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొంటూ, సాగు ఖర్చులు తగ్గించుకొని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. జి. లక్ష్మీ సూచించారు. జిల్లా స్థాయి వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం మండల కేంద్రమైన కంచికచర్లలో జిల్లా వ్యవసాయ అధికారి డి యమ్ ఎఫ్ విజయ కుమారి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 867 మంది చిన్న, సన్నకారు రైతులకు 1.67 కోట్ల రూపాయల వ్యవసాయ యంత్రీకరణ రాయితీ నిధులు జమ చేసిన మెగా చెక్‌ను అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో యంత్రీకరణ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొంటూ, సాగు ఖర్చులు తగ్గించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. రైతులకు ఉన్న కమతాలోనే మార్కెట్ గిరాకీ ననుసరించి వైవిధ్యమైన పంటలు వేసుకొంటూ, ప్రకతి వ్యవసాయము వైపు అడుగులు వేయాల్సిన అవసరాన్ని వివరించారు. అధిక నీటి అవసరము ఉన్న వరి పంటనే కాకుండా, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్ల తోటలు వేసుకున్నట్లైతే, రైతుకు నికరాదాయం పెరగడంతోపాటు, పురుగులు తెగుళ్ళను అదుపులో ఉంచుతూ నేల ఉత్పత్తి సామర్థ్యాన్ని, పర్యావరణాన్ని సంరక్షణ సాధ్యమవుతుందని తెలియజేశారు. రైతులందరూ ఏటా 15 శాతం వద్ధిరేటుతో 2047 కల్లా రైతు తలసరి ఆదాయం 55 లక్షలు ఉండేలా పెంచుకోవలసిందిగా కోరారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో 67 లక్షల రూపాయల విలువ కలిగిన 126 పరికరాలను 38 లక్షల రూపాయల సబ్సిడీతో రైతన్నలకు అందజేసినట్లు తెలిపారు. డ్రోన్స్ ద్వారా పంటలపై మందులను స్ప్రే చేసే విధానం దశ్య రూపంలో రైతన్నలకు కలెక్టర్ ఎమ్మెల్యే చూపించారు. జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్ విజయ కుమారి జిల్లాలో పంపిణీ చేసిన యంత్ర పరికరాలు రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకష్ణ, యార్డు చైర్మన్ కోగంటి బాబు, కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, అగ్రికల్చర్ రీసెర్చి స్టేషను ప్రిన్సిపల్ సైంటిస్ట్ హెడ్ అగ్రికల్చర్ రీసెర్చి స్టేషను, గరికపాడు, ఎస్.కృష్ణమరాజు, శ్రీ సుధాకర్, డి యమ్ ఆగ్రోస్ సుధాకర్, కంచికచర్ల తహాశీల్దార్ వేమూరి మానస, ఎంపిడిఒ బిఎం లక్ష్మీ కుమారి, పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక, నందిగామ వ్యవసాయ సహాయ సంచాలకులు ఐకె.శ్రీనివాస్, జిల్లాలోని వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

డ్రోన్లను పరిశీస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, ఎంఎల్‌ఎ సౌమ్య, ఆర్‌డిఒ బాలకృష్ణ, తదితరులు

కస్టమర్ల విశ్వసనీయతకు ప్రతిరూపం ఎస్‌ఎల్‌వి గ్రూప్

విజయవాడ, మంగళగిరి, అమరావతిల్లో ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్ఎల్‌వి గ్రూప్ 2007 సంవత్సరంలో భీమవరం పట్టణంలో సరసమైన గృహాలు, భూములను అందించాలనే ఉద్దేశ్యంతో ఎస్ఎల్‌వి గ్రూపును ప్రారంభించినట్లు ఆ సంస్థ సిఇఒ వేగేశ్న అప్పలరాజు (నాని) వివరించారు. దశాబ్ద కాలంలో బలమైన ఉనికిని, బ్రాండ్‌ను సృష్టించి, 2015 సంవత్సరంలో విజయవాడలో అడుగు పెట్టినప్పుడు ఎస్ఎల్‌వి గ్రూప్ తన తదుపరి లక్ష్యాన్ని తీసుకుని గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ఎస్ఎల్‌వి అంజనీ హైట్స్' పేరుతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైందన్నారు. రాజధాని నగరంలో ఇదే తమ మొట్టమొదటి ప్రాజెక్టు అని సంస్థ వ్యవస్థావపకులు పెన్మెత్స శ్రీనివాసరాజు సమర్థవంతమైన మార్గదర్శకత్వం, నిబద్ధతతో, ఎస్ఎల్‌వి గ్రూప్ ప్రజల్లో తనదైన ముద్ర వేయడం ప్రారంభించిందన్నారు. అనేక మంది విశ్వసనీయ, కస్టమర్ల ప్రోత్సాహం, కొనుగోలుదారుల నుండి మంచి స్పందన కారణంగా, ఎస్ఎల్‌వి గ్రూప్ వివిధ నిర్మాణ రూపాల్లో తన ఉనికిని విస్తరించిందన్నారు. ఫలితంగా, ఈ సంస్థ ఇప్పటివరకు 24 రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లు, 3 వాణిజ్య ప్రాజెక్టులు, ఒక విద్యా సంస్థతో ముందుకు వచ్చిందని వివరించారు.

ఎస్ఎల్‌వి గ్రీన్ మెడోస్ విల్లాస్ విజయవాడ, రామవరపాడు 249 లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లాలు240 చదరపు గజాల నుండి 500 చదరపు గజాల వరకు అందుబాటులో 3500 ఎస్ఎఫ్‌టి నుండి 600 ఎస్ఎఫ్‌టి విల్లాలుప్రత్యేకమైన సౌకర్యాలతో 2 క్లబ్ హౌస్‌లు, ల్యాండ్ స్కేపింగ్, ఓపెన్ స్పేసేస్

- మొత్తం ఫ్లాట్‌లు : 410 – ప్రత్యేక సౌకర్యాలతో క్లబ్ హౌస్‌లు, 2 బిహెచ్‌కె, 3 బిహెచ్‌కె, 4 బిహెచ్‌కె ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయి.

ఎస్ఎల్‌వి గ్రీన్ ల్యాండ్స్ గుంటుపల్లి ఓపెన్ ప్లాట్లు

మొత్తం విస్తీర్ణం : 15 ఎకరాలు, మొత్తం ప్లాట్లు:147

–సిఆర్‌డిఎ ఆమోదించిన ప్లాట్లు, కొనుగోలుకు సిద్ధంగా ప్లాట్లు సిద్ధంగా ఉన్నాయి.

ప్లాట్ పరిమాణాలు : 184 చదరపు గజాల నుండి 2338 చదరపు గజాల వరకు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

ఎస్ఎల్‌వి అంజనీ హైట్స్ నగరంలో ఒక అద్భుతమైన మైలురాయిగా నిలుస్తుందని ఆ సంస్థ సిఇఒ వేగేశ్న అప్పురాజు (నాని) అన్నారు. అంజనీ హైట్స్ విలాసవంతమైన, నాణ్యమైన ప్రమాణాలను కలిగి ఉంటుందని, ఇది అత్యాధునిక వసతులతో ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తుందన్నారు. తూర్పు లేదా పడమర వైపు మీ ప్రాధాన్యత ప్రకారం అపార్ట్‌మెంట్‌ను ఎంచుకోవచ్చు అని తెలిపారు. కస్టమర్ల అభిరుచికి సరిపోయే లక్ష్యంతో దీన్ని రూపొందించామన్నారు. ఫ్యూచరిస్టిక్ డిజైన్ నుండి ఉత్కంఠభరితమైన ల్యాండ్‌స్కేపింగ్ వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాజెక్టు ఉన్న మరో ప్రాధాన్యత వెస్ట్ – బైపాస్‌ను అనుకొని, పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ దగ్గరలో ఉండటం ఈ ప్రాజెక్టు హైలెట్స్ అని, ఎస్ఎల్‌వి అంజనీ హైట్స్ మీ ఇంటికి సరైన చిరునామాగా నిలుస్తుందని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కోసం : 9859595939 నెంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

క్లబ్ హౌస్ సౌకర్యాలు :

– ఫలహారశాల(ఫుడ్ కోర్ట్), సూపర్ మార్కెట్, స్పా, బ్యూటీ సెలూన్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, లైబ్రరీతో లాంజ్, వ్యాయామశాల, అతిథి గదులు, మినీ థియేటర్, ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్, ఇండోర్ ప్లే ఏరియా, మా ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అమరావతి గ్రాండ్, గుణదల, 214 ఫ్లాట్లు, క్లబ్ హౌస్‌లతో విలాసవంతమైన అత్యాధునిక సౌకర్యాలతో,సెంటర్ గార్డెనింగ్, 3 బిహెచ్‌కె, 4 బిహెచ్‌కె, 3 బిహెచ్ఎఎ–2324 ఎస్ఎఫ్‌టి, 4 బిహెచ్‌కె–2850 ఎస్ఎఫ్‌టి, 3250 ఎస్ఎఫ్‌టిలతో అందుబాటులో ఉన్నాయి. మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఎస్‌విఎల్ అమరావతి ప్రైడ్"మంగళగిరి లగ్జరీ జీవితం ఆస్వాదించాలనుకునే వారికి ఇదొక సదవకాశం. తెనాలి ఫ్లై ఓవర్ పక్కన, మంగళగిరి నడిబొడ్డున రూపొందించాం.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.